

# కదలిక

బలివాడ కాంతారావు

ఎవరు చావకండా వుండిపోతారు? ఏదో ఒకనాడు యీబొంది సరికదా? అయితే కొందరు చావడానికి ఒప్పుకోరు. మరి కొందర్ని చుట్టూవున్నవాళ్లు చావకుండా చెయ్యాలని చూస్తారు. నిజమేమరి—యీ భాగ్య భోగాలతో నున్న శ్రీశైలం చావడానికి యెందుకొప్పుకోవాలి? అంత గొప్పవాడ్ని రక్షించడానికి యముడ్నే మోసగించాలని చూస్తున్నారు డాక్టర్లు. ఈ అరవయ్యో పడిలో రెండో సారి హార్టు యెటాక్ వస్తే నిమిషాలుమీద ఆసుపత్రిలో స్పెషల్ వార్డులో పడేశారు శ్రీశైలాన్ని.

ఈ వార్త వూరంతా ప్రాకిపోయింది. వద్దంటే ఒక్క నిముషం అంటూ మనుషులు మూగిపోతున్నారు. ఆయన మంచంమీద కళ్ళు మూసుకునే వున్నాడు. ముక్కులో ప్రాణవాయువు గొట్టం. జీవితంలో యింతవరకు కదలికను చూపిన మనిషి కదలకుండా పడివున్నాడు. ఐనా ఆమాత్రం వినపడకండా వుంటాయా ఆ గుసగుసలు అనుకుని అంటున్న వాళ్లు లేకపోలేదు— "మహానుభావుడు. ఆ చేతికి తిరుగులేదు. ఎన్ని వుపకారాలు చేశాడు? ఎందరికో?"

సాయంత్రం వరకూ కార్లమీద

వస్తూనే వున్నారు. ఒక్క కొడుకూ అమెరికాలో వున్నారు. ఒక్క కూతురూ భర్తతో యింగ్లండులో వుంది. దగ్గర వున్నది భార్య ఒక్కర్తె. ఆమె మౌనంగా మంచం దగ్గర కూర్చొని వుంది. వచ్చే మనుషులు ఆమె తమరాక చూడాలని కాబోను ఒక ప్రక్కనించి యింకొక ప్రక్కకు కదలుతూ అప్పటికీ ఆమె చూపులో పడకపోతే—"మరేం ఫరవా లేదమ్మా ఆయన చేసినమంచి యీ సమయంలో కాక మరెప్పుడు?"

ఒకాయన కళ్ళద్దాలు తీసి కళ్ళు తుడుచుకుని వెళిపోయాడు. ఇంకొకాయన పాదరీ—ప్రార్థించాడు జ్యోతిష్యం చెప్పాడింకొకడు ప్రాణంకేధకాక్కా లేదని. రక్తపోటు చూసిన డాక్టరు ఆమెకు వినపడేటట్లు "He is improving" అనుకుంటూ వెళిపోయాడు.

చీకటి యింకా పడలేదు. శ్రీశైలం ఒక్కసారి మెల్లగా కుడి చెయ్యి కదిపాడు. ఆ వార్త బయటకు వెళిపోయింది. నర్సు గబగబ వచ్చి అందర్నీ బయటకు పంపాలని బ్రతిమాలి ప్రయత్నించింది. లాభం లేక "ఆయన బ్రతకాలంటే ఒంటరిగా వుండవలసిన అవసరం వుంది" చాలా గడుసుదిగా వుంది. కొంటకొంటా చూసింది అందరూ కదిలేవరకూ అక్కడే వుంది.


అంతా వెళిపోయారు. కర్టెను అడ్డు పెట్టి మరీ "ఎవర్నీ రానీయకండమ్మా" అని అతని భార్యతో చెప్పి మరీ వెళ్ళింది. భార్యపేరు జానకమ్మ. శ్రీశైలం యెప్పుడూ జానీ అని పిల్చేవాడు. జానీ గురించి జానీ యెదరగా యెందరితో యెన్నోసార్లు పొగుడుతూ చెప్పుకున్నాడు. ఆ రోజుల్లో—అంటే పెళ్ళి అయ్యే రోజుల్లో—ఆమె చదువుకున్న పిల్ల బి. ఎ. అని మగాళ్ళే సగర్వంగా ఒక బిరుదులా తగిలించుకునే ఆ రోజుల్లో ఆడది తగిలించుకుందంటే పెళ్ళిళ్ళ మార్కెట్టులో పెడసరగా వుంటుందన్న వాదుకూడా వుండేది. ఈ బ్రతుకొక ప్రవాహం. అందులో యీ నిందలన్నీ నీటిబుడగలుగా తీసుకుని జానకమ్మ పట్టించు చేసుకోలేదు. ఏదోవిధమైన నిందలు పెళ్ళయ్యాక కూడా వచ్చేయి. ఈ నాటికీ నిందలు వింటుంటే ప్రవాహంలో నీటి బుడగలు యెలావుంటాయో జీవిత ప్రవాహంలో నిందలూ అంతే. చివరకు యేదో ఒక నిందలేనిది యీ బొందిలో ప్రాణం పోదు

నర్సు బలవంతాన అందర్నీ వెడలగొట్టిందిగానీ వీళ్ళంతా వదలిన గాలి యింకా ఆ వాతావరణంలో వుంది. వాళ్ళు అంటించిన పాదధూళి నేలనే వుంది శ్రీశైలం చుట్టూ వీళ్ళ అభిమానాల అసలు రూపులు ప్రశ్నలై కదలుతున్నయ్. ఇతను యెవరు? యేం చేశాడు? ఎవరికి చేశాడు? ఎలా చేశాడు? ఎందుకు చేశాడు?

బహుశః చిత్రగుప్తుడి డైరీలో యీ



ఇంకా ఉంది




ప్రశ్నల క్రిందే జవాబులుండి—ఆ జవాబులు బట్టి ఆ ప్రాణికి దివ్యవిమానం పంపాలో, యమకింకర్లు యీ డ్సాలో వీర్ణయిస్తాదేమో?

జానకమ్మ ఆతృతగా చూస్తోంది. పెద్ద డాక్టరు తనిఖీ చేశాడు. 'ఫరవాలే-మ్మా' అన్నాడు. అతను వెళ్ళాక కూర్చుంది. వాళ్ళంతా వున్నప్పుడే మనసు కాస్త దిట్టంగా వుండేది. ఈ యేకాంతంలో ఆలోచనలు, ఎన్నెన్నో గుర్తుకు వస్తున్నాయ్ గతంనించి తలుపులు ఒక్కసారి భవిష్యత్తుకు దాటేశాయ్. అతను యేమైనా అయిపోతే....యీ వచ్చిన వాళ్ళకంటే తనకు తగిలిన దెబ్బ....కట్టూ బొట్టూ....ఆకారం....మార్పు ఓ చక్రాన్ని త్రిప్పుతున్న బెల్టు తెగి—మిల్లంతా ఆగిపోయినంత పని అవుతుంది.

ఈ వికారమైన వూహల్ని వదలించుకోవాలని కిటికీ వేపు ముఖం త్రిప్పింది జనరల్ వార్డు వరండాలో యెముకల పోగుల కదలిక కనిపించింది. ఎందుకో భయం వేసింది. కళ్ళు పైకెత్తింది. దూరదూరాన పిట్టలెగురుతున్నయ్. చెట్ల వనం పందెర వేసినట్లుంది. పూలతో పైకెగసిన మొక్కలు, భూమినంటుకున్న పచ్చగడ్డి, ఇంత అందమైనవి అందంగా లేవు. బాధపడుతున్న వాళ్ళకు అందం పికారంగా కనిపిస్తుందేమో? సుఖపడే వాళ్ళకు వికారం అందంగా కనిపిస్తుందా?

ఈ ప్రశ్నలు యెదుటివాళ్ళ కష్టాలు, బాధలు గురించి ఆలోచింపజేసింది. అతను కాలు కదిపాడు. ఆలోచనలు ఓ క్షణం మాసిపోయాయి. బయట నర్సు వార్డుబోయ్ చిన్న ఘర్షణపడ్డారు. ఒంటరిగా కూర్చోవటమే బాగుంది. ఎన్నెన్నో ఊహించుకోవచ్చు. ఆపత్సమయంలో

జరగలేని విషయాలు జరిగిపోతున్నట్లు తల్చుకుంటే ఎంత హాయిగా వుంటుంది. పరుపుమీద చెయ్యిపెట్టి అరచేతిపై బుగ్గ వాల్చి జానకమ్మ ఆలోచించుకుంటున్నది.

శ్రీశైలంకు తెలివి వచ్చింది. చిన్ని నవ్వు. నాకు తెలుసు. విద్యార్థివే నాకు యైనదానివని అన్నట్లా చిరునగవు. అతను నెమ్మదిగా మాటాడాడు.

"నా శరీరం కంపు కొట్తోంది."

ఆమె మౌనంగా చూస్తోంది.

"కొన్ని శరీరాలు యెప్పుడూ కంపే కొట్తాయ్."

"అలా అనకండి."

"ఈ కంపుమీద ఎంత అభిమానమో!"

అలా చూస్తుంటే ...

"వాసనమూనె వుందా? పౌడరో.... నా ఒళ్ళంతా రాసేద్దూ...."

ఆమె రాస్తుంటే....

"నన్ను పెళ్ళికి తయారు చేస్తున్నావే...."

మౌనం.

"ఆ రోజులు జ్ఞాపకం తెచ్చుకో.... నీ జీవితం అంతా లోకం దృష్టిలో .... కదలికే...."

ఇంతలో పెద్దడాక్టరు మళ్ళీ ప్రత్యక్షం. ఊహలు మళ్ళీ మాసిపోయాయి. అతను ధైర్యమే చెప్తున్నాడు. అతను వెళ్ళాక శాస్త్రిపు కూతురు కొడుకూ జ్ఞప్తికి వచ్చారు. చీకటి చిక్కనౌతున్నకొద్దీ, గతంలో చీకటిగదుల్లో చిక్కుకున్న జీవితఘడియలు జ్ఞప్తికి వస్తున్నాయ్.

ఆమె యింట్లో అడుగు పెట్టేసరికి డబ్బు వుంది. ఎవరొచ్చినా యేమి తెచ్చారు! ఏంచేసినా యేమి లాభం? అన్న ప్రశ్నలేగాని, వచ్చిన వాళ్ళకు యిది పెట్టాము. అపేక్ష లేకండా యిసి చేసాం అన్న తృప్తిలేదు. జానకమ్మ చదువుకు మర్యాదలేదు — అపనమ్మకం. కట్టు కథలను విన్నది. జీవితం దుర్భరంగా వుండేది కొన్ని ఆశలు పెట్టుకుని వచ్చింది. ఆ ఆశలు అడియాశలు కాగానే ఆమెకు మిగిలింది రెండేరెండు బాటలు ఒకబాట తెగతెంపులు చేసుకుని స్వేచ్ఛగా టీచరుగా మళ్ళీ బ్రతకడం. రెండవది భరించడం శ్రీశైలం పిరులాంటివాడు. చంచలమైన మనిషి. తనూ అతనిలా పల్చనై పోతే... చీకటి చీకటిని కలుపుకుంటే ... అపనమ్మకం అపనమ్మకంతో కూడితే.... చివరకు చావులో మనిషికి అమరత్వం యెలా వస్తుంది? స్వలాభం. దగా. నటనతో నిండిన యీ చీకటి యింట్లో వెలుగుగా ప్రకాశించాలన్న ఆమె తాపత్రయం. అపనమ్మకాల మధ్య ఒక నమ్మకం ప్రతిష్ఠించాలన్న ఆమె కృషి .... అందులో ఆమె పడ్డ యిబ్బందులు. బాధలు. నిందలూ. నిష్ఠూరాలూ ...అన్నీ జ్ఞాపకానికి వచ్చి అర్ధరాత్రయినా నిద్దర పట్టలేదు.

ఆమె యీ మంచంపై తెలివిలేకండా

ఎదిపున్న యీ శ్రీశైలం అన్న ఒటక ఒక కుండలా యెలా భరించిందో? ఈ అహంతో యెగిరిపోతున్న దూదిని దిండు సంచిలో యెలా కుక్కిందో?

అతను కాళ్లూ చేతులూ రెండూ ఆడిం చాడు. కంటిరెప్పలు లేవడానికి ప్రయ త్నిస్తున్నాయ్. ఇతను చిత్రగుప్తుడి యెద రగా నిల్చొని అతను వేసిన ప్రశ్నలను లెఖ్ఖపెట్టున్నట్లు చేతివ్రేళ్ల కదుపుతున్నాడు. బాగా తెలివిస్తే యితనిది పునర్జన్మక్రింద లెఖ్ఖ అన్నట్లు డాక్టరు ఆమెవేపు చూస్తు న్నాడు. అతను చూస్తుండగానే శ్రీశైలం తొలిసారి పదిహేను గంటల సమాధి తరవాత కళ్లు విప్పాడు. పెళ్లాం కనిపిం చింది. ముక్కులో గొట్టాలు తీసేమని సైగచేసాడు. డాక్టరు తీసి అలా ఓ క్షణం నిల్చున్నాడు. తరవాత అక్కడ నించి కదలిపోయాడు. జానకమ్మ ఒక్కర్తే వుంది. శ్రీశైలం నోరు మెల్లగా పెగి లింది. అతని మాటలు బాగా స్పృహ వచ్చిన మనిషి అన్నట్లే వున్నయ్. ఈ పాపాలన్నీ నా దగ్గర కాదు. విన్ను భరించిన నీ యింటి దేవతదగ్గర నివేదించి క్షమాపణ చెప్పిరా అని యముడు చెప్పి పంపినట్లున్నయ్ అతని మాటలు.

"నా కింకో—జానీ...వుండేదని..."

"తెలుసు."

"ఎప్పుడూ అడగలేదేం?"

మౌనం.

"నాకెందుకు తెగున వచ్చింది?"

ఎయ్యా!

"ఆ పేరు నీకు వచ్చేస్తుందని...."

శ్రీశైలం డబ్బుకోసం. సుఖంకోసం. అధికారంకోసం....చేసిన కదలికలో.... చేసిన అపరాధాలు. అవి కప్పుకోడానికి చేసిన దానధర్మాలు....ఆ రోజుల్లో ఇవన్నీ తన తెలివితేటల ప్రభావంవల్ల లోకంలో చెలామణీ అయిపోయా యనుకున్నాడు. ఈ క్షణంలో అవన్నీ—ఎవరివాళ్ళమీద విసరిన రాళ్ళలాగే అగుపించాయ్. ఆ రాళ్ల తగిలి కారుతున్న రక్తాలను చూసి యేడ్చే బాలుడిలా....యీ క్షణంలో అతని కళ్ళంట అదేపనిగా నీరు కారిపోతోంది... ఏదో చెప్దామనుకుంటున్నాడు మాట సరిగ్గా రాలేదు. "లోకంతోపాటు నీ దగ్గరా దాచాను. నా గుండె ఆగిపోతే అంతే.... నా గుండె డాక్టర్లు ఆగిపోయిందన్నా నిత్యం కొట్టుకునే వుంటుంది...." ఇలాంటి మాటలేవో అందామనుకున్నాడు. ఏమీ అనలేక .... ఇంకా కొద్దిగా బలం మిగిలిందేమోనని....తలతో సైగ చెయ్య బోయాడు. చేయి కదిపించబోయాడు. కళ్ళతో చెప్పబోయాడు. ఆ చివరి కోరిక— అదే జీవితంలో అసలైన సిసలైన కోరిక....తీరడానికి తన అంగాలేవీ ఆజ్ఞ లను తీసుకోకండా ఊరుకున్నయ్. బల వంతాన లేచిపోయి ఆమెను ముట్టుకుందా మనుకున్నాడు. అలా లేస్తూ ఆమెను అంటకండానే కూలబడిపోయాడు అదే అతని చివరి కదలిక.